శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

27-08-2026 నుండి 02-09-2026

**గత మూడు రోజులుగా వాతావరణం:**

గత మూడు రోజులుగా తెలంగాణలో మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగుతూ, కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలు కురిసాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 32–33 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉంది.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన:**

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో మబ్బులతో కూడిన వాతావరణంతో పాటు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 29–31 తేదీలలో తేలికపాటి వర్షాలు కొనసాగి, సెప్టెంబర్ 1–2 తేదీలలో వర్షపాతం కొంత పెరిగే అవకాశం ఉంది.

- గరిష్ట ఉష్ణోగ్రతలు: 28°C to 33°C
- కనిష్ట ఉష్ణోగ్రతలు: 20°C to 24°C
- సగటు వర్షపాతం: 0.78 మి.మీ

**మొదటి రోజు (27/08/2026 08:30 గంటల నుండి 28/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**రెండవ రోజు (28/08/2026 08:30 గంటల నుండి 29/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**మూడవ రోజు (29/08/2026 08:30 గంటల నుండి 30/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**నాలుగవ రోజు (30/08/2026 08:30 గంటల నుండి 31/08/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (31/08/2026 08:30 గంటల నుండి 01/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- తేలికపాటి వర్షాలు మరియు మబ్బులతో కూడిన వాతావరణం ఉన్నందున ఆకుకూరలు మరియు కొత్తగా నాటిన కూరగాయ పంటలకు అవసరమైనప్పుడు మాత్రమే నీటిపారుదల చేయాలి. తోటల్లో నీరు నిల్వ ఉండకుండా సరైన పారుదల సౌకర్యం కల్పించాలి.
- నేల తేమ ఎక్కువగా ఉన్నప్పుడు కలుపు తీయడం, అంతర సేద్యం, మొక్కలకు ఊతం ఏర్పాటు చేయడం వంటి పనులను చేపట్టకూడదు. నేల పని చేయడానికి అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే ఈ పనులను చేపట్టాలి.
- సొరకాయ, బీరకాయ, కాకరకాయ, దోసకాయ వంటి తీగజాతి కూరగాయ పంటల్లో తీగలను పందిరిపై సక్రమంగా విస్తరించి, మంచి గాలి ప్రసరణ ఉండేలా చూడాలి. దీనివల్ల అధిక తేమ తగ్గి తెగుళ్ల వ్యాప్తిని నివారించవచ్చు.
- నర్సరీల్లో నీరు నిల్వ ఉండకుండా మంచి పారుదల కల్పించాలి. నారు కుళ్లు తెగులు లక్షణాలు కనిపించిన మొక్కలను తొలగించి నాశనం చేయాలి మరియు కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 % డబ్ల్యూ.పి. పొడి మందును లీటరు నీటికి 2.5 గ్రాములు చొప్పున కలిపి నర్సరీ మడుల్లో మందు ద్రావణాన్ని నేలలోకి బాగా ఇంకేలా పోయాలి.
- తీగజాతి కూరగాయ పంటల్లో పండు ఈగ ఉధృతిని గమనిస్తూ, ఈగ సోకిన మరియు రాలిపోయిన కాయలను సేకరించి నాశనం చేయాలి. పండు ఈగ నియంత్రణకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను హెక్టారుకు సుమారు 10 చొప్పున ఏర్పాటు చేయాలి.
- పంటలను తరచుగా పరిశీలిస్తూ తెల్లదోమ, పేను బంక, తామర పురుగులు మరియు పచ్చదోమ ఉధృతిని గమనించాలి. పర్యవేక్షణ కోసం ఎకరాకు 20 పసుపు రంగు మరియు 20 నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి.
- టమాటా మరియు మిరప పంటల్లో కాయతొలిచే పురుగులను తరచుగా గమనించాలి. పురుగు సోకిన కాయలను సేకరించి నాశనం చేయాలి. పురుగు ఉధృతి పెరిగినప్పుడు ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్.జి.ను లీటరు నీటికి 0.4 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- వర్ష సూచన ఉన్నందున వర్షానికి ముందు పురుగుమందులు లేదా శిలీంధ్రనాశక మందులను పిచికారీ చేయకూడదు. వర్షం లేని సమయంలో, పంటపై మందు బాగా ఆరిపోయే అవకాశం ఉన్నప్పుడు మాత్రమే పిచికారీ చేయాలి.

- మిరప (నర్సరీ దశలో నారుకుళ్ళు తెగులు నిర్వహణ – తక్కువ వర్షపాత పరిస్థితులలో నిర్వహణ పద్ధతి)
  - 15–20 సెం.మీ. ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేయాలి. విత్తనాలను ట్రైకోడెర్మా ఆస్పెరెల్లం @ 10 గ్రా./కిలో విత్తనం లేదా క్యాప్టాన్/థైరమ్ @ 3 గ్రా./కిలో విత్తనంతో శుద్ధి చేయాలి. నారుకుళ్ళు లక్షణాలు కనిపిస్తే మెటలాక్సిల్ + మ్యాంకోజెబ్ (రిడోమిల్ గోల్డ్ MZ 68 WG) @ 2.5

గ్రా./లీటరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా./లీటరు ద్రావణంతో నర్సరీ మడులను డ్రెంచింగ్ చేయాలి. నీరు నిల్వ కాకుండా సరైన నీటి పారుదల కల్పించాలి.

- నర్సరీలో వరుసల పద్ధతిలో విత్తనాలు వేయాలి. దీని వల్ల మొక్కలు సమానంగా పెరగడంతో పాటు గాలి ప్రసరణ మెరుగుపడి నిర్వహణ సులభమవుతుంది. (నల్ల తామర పురుగు మరియు మిరప ఆకు ముడత వైరస్) ను తట్టుకొనే హైబ్రిడ్లను ఎంపిక చేయాలి. అర్క తేజస్వి హైబ్రిడ్ సాగుకు సిఫారసు చేయబడుతుంది.
- తక్కువ వర్షపాతం (ఎల్నినో) పరిస్థితుల్లో, నర్సరీలో తేలికపాటి మరియు తరచుగా నీరు అందించి నేల తేమను నిలుపుకోవాలి. వరిగడ్డి లేదా ఇతర సేంద్రీయ మల్చింగ్ ఉపయోగించి తేమను సంరక్షించాలి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో 50% షేడ్ నెట్ ఏర్పాటు చేసి మొక్కలను వేడి ఒత్తిడి నుంచి రక్షించి మంచి మొక్కల పెరుగుదలను సాధించాలి.
- చివరి దుక్కిలో బాగా కుళ్లిన పశువుల ఎరువు (FYM) 20-25 టన్నులు హెక్టారుకు ట్రైకోడెర్మా సూడోమోనాస్ + @ 2.5 కిలోల చొప్పున హెక్టారుకు కలిపి నెలలో బాగా కలపాలి.

పండ్లు

- మామిడి
  - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - కాండం తొలుచు పురుగు ఉన్నట్లయితే, గట్టి ఇనుప తీగను కాండం లోపలికి చొప్పించి బయటికి లాగి చంపివేసి, రంధ్రాలలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మందును 1 మి.లీ. నీటికి కలిపిన ద్రావణాన్ని లేదా పెట్రోలు లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్లలను వేసి, బంకమట్టితో మూయాలి.
  - కొత్తగా చిగురించిన ఆకులపై కార్బెండజిమ్ మందును లీటరు నీటికి 1 గ్రాము చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - కొత్తగా వచ్చే చిగురులపై సూక్ష్మధాతు పోషకాల లోపాలు తలెత్తే అవకాశం ఉన్నందున, లీటరు నీటికి 2 గ్రాముల ఫార్ములా—4 సూక్ష్మధాతు పోషక మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయడం ద్వారా ఈ లోపాలను నివారించవచ్చు.
- జామ
  - టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండుపుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.

- ➢ వర్షం ఆగిపోయిన తర్వాత, అంతకు ముందు ఎరువులు వేయకపోతే, 05 సంవత్సరాలు ఆపైన వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు 75 కిలోలు) ప్రతి చెట్టుపాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 545 గ్రాయూరియా + 1250 గ్రా SSP + 425 గ్రా పోటాష్ వేసుకోవాలి (MOP).

- నిమ్మ మరియు బత్తాయి
  - ➢ బత్తాయి మరియు నిమ్మలో పరిపక్వతకు వచ్చిన 'అంబే బహార్' (జనవరి—ఫిబ్రవరిలో పూత, జూలై—ఆగస్టులో కోత) పంటను కోయాలి.
  - ➢ తగినంత వర్షం పడకపోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో మొక్కల పెరుగుదల కోసం నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
  - ➢ నిమ్మలో సిట్రస్క్యాంకర్/గజ్జితెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- నేరేడు - చెట్ల చుట్టూ నీరు నిల్వకుండా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. అధిక తేమ ఉన్న సమయంలో తోటలను తరచూ పరిశీలించి పురుగులు, తెగుళ్లను గుర్తించాలి. సిఫార్సు చేసిన ఎరువులు మరియు మొక్కల సంరక్షణ చర్యలను వర్షాల మధ్య వచ్చే పొడి రోజుల్లో చేపట్టాలి. భారీ వర్షాలు లేదా బలమైన గాలుల వల్ల దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి తొలగించాలి. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- పసుపు
  - ➢ యూరియా 50 కేజీలు మరియు పోటాష్ 25 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - ➢ మెటలాక్సిల్ + మాంకోజెబ్ (2.0 మి.లి/ఒక లీటరుకు ) ఉండే విధంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు.
- అల్లం
  - ➢ యూరియా 54 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పై పాటుగా చల్లుకోవాలి. వర్షాలు లేనట్లయితే 2 నుండి 3 సార్లు నీరు పారించుకోవాలి.
  - ➢ మెటలాక్సిల్ + మాంకోజెబ్ (3.0 గ్రా /ఒక లీటరుకు ) ఉండే విధంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోసుకోవడం గాని లేదా డ్రిప్ ద్వారా ఇవ్వడం ద్వారా దుంప కుళ్ళుని నివారించవచ్చు. వేప పిండిని 200 కేజీలు ఒక ఎకరాకు ఉండే విధంగా పైపాటుగా చల్లుకుని నీరందించడం ద్వారా దుంప కుళ్ళుని అరికట్టవచ్చు

- ఆయిల్ పామ్
    - వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా  కొమ్ము పురుగు నివారణకు  ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్ + స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ @ 2 గ్రా./లీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదు భాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
    - గానోడెర్మాతెగులుసోకిన ఆయిల్ పామ్ మొక్కలకు ఈ క్రింది పద్ధతులలో చికిత్స చేయాలి: ప్రొపికోనజోల్ (ఒక్కో ఆయిల్ పామ్ మొక్కకు 40 లీటర్ల నీటిలో 80 మి.లీ. మందుకలిపి) తో నేలను తడపడం, పైరాక్లోస్ట్రోబిన్ + టెబుకోనజోల్ (100 మి.లీ. నీటిలో 10 మి.లీ.) తో కాండానికి ఇంజెక్షన్ చేయడం, మరియు కాండానికి శస్త్రచికిత్స చేసి, ఆ తరువాత కార్బెండాజిమ్ + మాంకోజెబ్ (1 లీటరు నీటిలో 10 గ్రాములు) పేస్టులా పూయాలి.
    - సంచి పురుగు, ఆకు సాలెపురుగు మరియు గొంగళి పురుగుల నివారణకు, లాంబ్డా సైహాలోత్రిన్‌ను లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

పూలు

- గులాబీ -  ప్రస్తుతం ఉన్న మబ్బులు మరియు తేమతో కూడిన వాతావరణం వల్ల నల్ల మచ్చ తెగులు త్వరగా వ్యాపిస్తుంది. ఆకులపై పసుపు రంగు అంచులతో కూడిన గుండ్రటి నల్లని మచ్చలు ఏర్పడి, ఆకులు రాలిపోవడం ఈ తెగులు ముఖ్య లక్షణం.తెగులు ఇతర మొక్కలకు వ్యాపించకుండా రాలిన ఆకులను ఏరి కాల్చివేయాలి. తెగులు నివారణకు లీటరు నీటికి కార్బండజిమ్ (1 గ్రాము) లేదా ప్రొపికోనజోల్ (1 మి.లీ.) చొప్పున కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి.
- రజనీగంధ / నేల సంపంగి - ప్రస్తుత తేమ మరియు మబ్బులతో కూడిన వాతావరణం మొగ్గ ఈగ ఉధృతిని తీవ్రతరం చేస్తుంది, దీనివల్ల సంపంగి మొగ్గలు విచ్చుకోకుండా వంకర్లు తిరిగి, కుళ్ళిపోయి పూల దిగుబడి పూర్తిగా దెబ్బతింటుంది
    - మొగ్గ ఈగ నివారణ - మొక్కల మొదళ్లలో మట్టిని కదపాలి. దీనివల్ల లోపల దాగున్న పురుగులు ఎండ దెబ్బకు లేదా పక్షులు తినడం వల్ల చనిపోతాయి. ముందస్తు జాగ్రత్తగా లీటరు నీటికి 5 మి.లీ. చొప్పున వేప గింజల కషాయం కలిపి 20 రోజుల వ్యవధిలో మొత్తం 3 సార్లు పిచికారీ చేయాలి. ఒకవేళ సమస్య తీవ్రంగా ఉంటే, లీటరు నీటికి 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ 40% + సైపర్మెత్రిన్ 4% EC మందును కలిపి 10 రోజుల వ్యవధి ఇస్తూ 3 సార్ల చొప్పున పిచికారీ చేయాలి. పైకి ఎగిరే తల్లి ఈగలను పట్టడానికి హెక్టారుకు 100 (ఎకరానికి 40) పసుపు రంగు జిగురు అట్టాలను అమర్చాలి.